

# పనిమనిషి

"న్యాయశ్రీ"

అబ్బబ్బా! ఈ పని మనుష్యులతో వేగడం మహా కష్టంగా వుంది. యజమానులకు యజమానులయిపోతున్నారు! కిందటికి ఎవరో అండిటు "నేను మొగవాడికి మొగుణ్ణి"ని. అట్లాంటి మహామహులున్నారు మా వూళ్ళో! రామరామ! వాళ్ళతో బాధ, పగవారికన్నా వొద్దు. అందరి ఇళ్ళల్లోనూ అంతే. కాని మాయింటో మరీనూ!

మా పనిమనిషి చాలా సుకుమారి. కాఫీ తాగందే పనీ చెయ్యలేదు! మా యింటో కాఫీలు పూర్తయిన తరవాత ఆ గిన్నెలు పెరట్లోకి తీసుకు వెళ్ళి, వాటితోనే కాఫీకాచి, తాగి మరీ పనిలో ప్రవేశిస్తుంది. రెండు గిన్నెలు తోముతుందో లేదో వాచీ చూసి "అబ్బో! తొమ్మిదయిపోయింది" అని ఆ గిన్నెలు అక్కడ పడేసి మరోయింటికి అప్పుడే దారితీస్తుంది. నిజానికి అప్పుడు టైము పావుతక్కువ యెనిమిది!

"ఏమే నూకాలూ! అప్పుడే వెళ్ళిపోతావున్నావు?" అని అన్నామా "మీ కెట్లాంటి తొందరో వాళ్ళకిమట్టుకు అట్లాంటి తొందర కాదమ్మా? ఎప్పుడూ మీ యింటో కూర్చుంటే పైవాళ్ళ పనులెట్లా అవుతాయనుకున్నారు? మళ్ళా మీ యింటికి వొస్తాగా" అని రిజన్ను తీస్తూ, నోటికి తాళం వేస్తుంది. మేం వూరుకోకుండా ఇంకా ఏమన్నా అన్నామా అంటే భరతనాట్య భంగిమాలూ, సంస్కృత సమాసాలు తప్పవు! ఇవన్నీ వూహించుకుని చక్కా నోరుమూసుకోవాల్సిందే.

మాపనిమనిషి అయిదిళ్ళల్లో పనిచేస్తోంది లెండి. అట్లాంటిది కాస్త వేగం రావొద్దూ? ఆహాం మరి అట్లాంటిదేం లేదు. పైగా అంటుంది. "మీకే కాదమ్మా, మాక్కూడా నిద్దర నేది వుంటుంది" అని. మళ్ళా మేం జీతం ఏమన్నా తక్కువిస్తున్నామా? రెండు రూపాయల పన్నెండణాలూ ముక్కుమీద గుద్ది మరీ వొసూలుచేస్తుంది. అందులో ఇంకో గమ్మత్తు. మూడురూపాయలిచ్చి పావలా యిమ్మంటే—"నాదగ్గర చిల్లరెక్కడుంది? పన్నెండణాలు ఇవ్వండి" అంటుంది. "పోనీ మూడూ రూపాయలూ తీసుకో. వొచ్చే నెల పావలా కొట్టేస్తా"నంటే వొప్పుకోదు! "పన్నెండణాలూ కక్కితే మరీ మాట్లాడు" అన్నట్టు మాట్లాడుతుంది, ఈ చిల్లర కరువు రోజుల్లో పన్నెండణాలు ఎక్కణ్ణుంచి తేవడం? మా వూర్లో రూపాయకి పద్నాలు గణాలే లెండి! అవయినా దొరికాయంటే యజ్ఞం చేసినంతఫలం! అట్లాంటి పన్నెండణాలూ, అక్షరాలా పన్నెండణాలు దాని చేతుల్లో పొయ్యడమంటే కళ్ళంట కారేవి నీళ్లు కావు — నెత్తురు చినుకులు!!

సాధారణంగా సామాన్య సంసారులకి, పనిమనిషి జీతాలివ్వడం, కాస్త ఒకటి, రెండు రోజులు, ముందూ, వెనకా అవకుండా ఎట్లా వుంటుంది చెప్పండి? మా 'దేవత'కి అట్లాంటివేం పనికి రావు! ఫస్ట్ తారీకయ్యేసరికల్లా 'ధగిడీబిచ్చం'


గజ్జి, వుండు, తామర
మొదలైన చర్మవ్యాధులకు
జెర్మెక్సును ఉపయోగించండి
క్రిములను జేరనివ్వకుండా చర్మ
వ్యాధులను మాన్పే ఆయింటుమెంటు





లిటిల్సు ఓరియంటల్ బామ్‌వారు
తయారుచేసినది

## ప్రేక్షకులు జేగీయమానంగా పొగడుతున్నారు

ఆంధ్ర దేశములో క్రిక్కిరిసిన జనసమూహము చూచి ఆనందించుచున్నారు

పద్మా పిక్చర్సు వారి

# దేవకన్య



## (అరవ టాకీ)

తారాగణము:

* సి. హొన్నప్ప భాగవతర్
* యు. ఆర్. జీవరత్నం
* టి. ఆర్. రామచంద్రన్
* యు. ఎన్. జానకి

వివరములకు:—

## సౌత్ ఇండియా పిక్చర్సు లిమిటెడ్, కారైకుడి

బ్రాంచీలు:— బెజవాడ — బెంగుళూరు — కోయంబత్తూరు

లాగ గుమ్మంలో కూర్చుంటుంది. ఆనా డాదివారం అయిందంటే ఇంక అడిగారూ మా అవస్థ! ఆఫీస్ వాళ్ళు ఆదివారంనాడు జీతాలివ్వరు! ఇంక అది మన్మల్ని మూడు చెరువుల నీళ్ళు తాగించిందన్న మాటే!

“అట్లాంటిదాన్ని మానిపించెయ్యకూడదుటండీ?” అని కొందరు బుద్ధిమంతులు ప్రశ్నలు వెయ్యొచ్చు. గానీ మా వూళ్ళో పనిమనిషి దొరకడమంటే ఏ. ఆర్. పి. డిపోలో కిరసనాయిలు దొరికినట్టే! అందుకనేగా ఒక్కొక్క పనిమనిషి నాలుగయిదిళ్ళల్లో వొప్పుకోవడం?

దీన్ని మానిపించేసాము అంటే చచ్చినా మరో పనిమనిషి రాదు. ఎంచాతంటే దీని ధాటీకి హరిహరాదులుకూడా ఆగలేరు శ్రీరామచంద్రా! బండబూతులు తిడుతుంది మా పిన్నిగారి చాకలిదానల్లే! ఆ తిట్లు భరించలేక “మీకో నమస్కారం, మీ పనికో పెద్ద నమస్కారం, మీ పనిదానికి అంతకన్నా పెద్దనమస్కారం” అని వెళ్ళిపోతారు.

దుర్భిక్షంలో అధిక మాసం! ఇంకా యీసంగతి వినండి. మా దేవతగారి అటెండెన్సు రిజిస్టర్ చూశారా? తనకి జ్వరం పేరుచెప్పి మూడురోజులు, పిల్లడి వొంట్లో బాగులేదని నాలుగు రోజులూ, ఇహ బ్రహ్మదేముడు వాళ్ళజాతికి శాంక్షన్ చేసిన శెలవు మూడురోజులూ, అప్పుడూ అప్పుడూ ఎగవెయ్యడాలూ అంతా మొత్తం నెలలో మూడో వొంతునాగా! ఇలాగయితే ఏలా అని నిలదీశామంటే బ్రహ్మప్రళయం జరిగిందన్నమాటే!

కీడెంచి మేలెంచమన్నాడు. మా నూకాల్లో వొక్క సుగుణం వుంది. ఏమిటంటారా? దొంగతనమన్నది లేదు. మా అజాగ్రత్తవల్ల ఏ వస్తువైనా పోయి దాని కంటబడ్డదా, పువ్వుల్లో పెట్టి తెచ్చిస్తుంది. కానీ, అప్పుడప్పుడు పంచదార, కాఫీగుండ కనబడక పోవడం కద్దు, నా చిన్నప్పుడు మా నాన్నగారి జేబులోని చిల్లరడబ్బులకుమల్లే! అదొక్కటి తప్పిస్తే యీ పనిమనిషి దేవత కాదు దెయ్యమే!


SAVE AS YOU WASH WITH

KERALA

**WASHWELL**

***Here's how Washwell works and Saves:***

A little Washwell gives you lot of lather and you need less of Soap — **YOU SAVE ON SOAP**

Washed in its gentle lather, clothes last langer — **YOU SAVE ON CLOTHES**

Clothes are quicker washed to brighter freshness in Washwell's active lather — **YOU SAVE TIME**

Its rich active lather draws out every trace of grit and grims, with ease — **AND YOU SAVE IN WASHDAY TOIL**

Washwell is pure washing Soap at moderate price — **YOU SAVE ON COST**

*MAKERS*

**KERALA SOAP INSTITUTE, CALICUT**

# Times have changed !




## TIME-KEEPERS

## *in Shakespeare's Day*


కాలం మారింది!

షేక్స్పియర్ నాడూ ఈనాడు

గడియారాలు




## *& present day*



ఎక్స్ట్రా "ఎఫ్"

18 కేరట్ సాలిడ్ గోల్డు, బరువైన కేస్ రూ. 280

రెగ్యులర్ ఆరబిక్ లేక కొత్త తరహా డయల్, అదే వెల.



ఎక్స్ట్రా "హెచ్"

8 కేరట్ సాలిడ్ గోల్డు, బరువైన కేస్ రూ. 345

షేక్స్పియర్ గడియారం పుట్టుకను చూశాడు. ఆరోజుల్లో స్క్రూలు లేవు. గుండుసూదులూ, రివెట్లూ గడియారాలను త్రిప్పేవి. వాటిలోని భాగాలు నేర్పరితనంతో నిర్మింపబడలేదు. ఈ రోజున 400 సం॥ల అనుభవమూ, నేర్పూ, పరిశోధనాశక్తి గడియారాలలో మూర్తీభవించాయి. భూత, వర్తమానాలలోని నిర్మాణ చాతుర్యాన్నంతనూ వెస్టెండ్ వాచీలు కలిగివున్నవి. కోరినయెడల క్యేట్లాగు ఉచితం.

## వెస్టెండ్ వాచ్ కంపెనీ

బొంబాయి — కలకత్తా

సరకు రాక ప్రకటింపబడిన అన్ని రకాలూ సప్లయి కాకపోయినా ఉన్న సరకునుబట్టి ఆర్డర్లను నిర్వహించడానికి ప్రయత్నిస్తాము.

# West End Watch Co

**Bombay** — **Calcutta**